ప్రజా దర్బార్‌కి వినతుల వెల్లువ

- ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తా...
- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో వినతులు వెల్లువేత్తయి.ప్రజలు, ఉద్యోగులు వారి సమస్యల వినతులను స్వయానా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అందజేస్తారు. ప్రజా దర్బార్ లో ముంచంగిపుట్టు మండలం చిప్పకూచింత గ్రామనికి చెందిన చిరంజీవి కుమారుడి అంగవైకల్యం ఉనప్పటికి 6000 రూపాయలు వస్తుందని 15000 రూపాయలు వచ్చేలా చూడాలని కోరారు.గురుకుల విద్యాలలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ చేసి పనికి తగ్గ వేతనం చెల్లించాలని అదే విధంగా కాశీపట్నం జీసీసీ రిటైర్డ్ ఉద్యోగి రిటైర్డ్ అయి ఇన్ని రోజులు అయిన సంబదింత బెనిఫిట్స్ ఇంకా రాలేదని అధికారులు బెనిఫిట్స్ వచ్చేలా చూడాలని,అలాగే జీసీసీ డి ఆర్ డిపో డీలర్స్ వేతనం పెంచాలని, భాష వాలంటీర్ లకు సి ఆర్ టీ గా మార్చాలని అదే విధంగా అనేక చోట్ల డి ఆర్ డిపోలు మరమ్మత్తులు చేయాలనీ కొన్ని చోట్లా పడిపోయి ఉన్నాయని వినతి పత్రాలు ప్రజలు ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పందిస్తూ సమస్యలను సంబంధిత అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించేలా చూస్తానని ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలసీ శశిభూషణంనాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం కాంతమ్మ, మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, టీడీపీ నాయకులు కర్ల అచ్చిబాబు,మాంద్యగురు స్వామి,గుజ్జెలి బొంజుబాబు, త్రినాధ్ కమలాకర్, గడుతుల మురళి, సాగర్, బుక్క జగదీష్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఐటిడిఎ పీఓ అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ : పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరి పైన ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. గురువారం పద్మాపురం గార్డెన్, అరకు ట్రైబల్ మ్యూజియంలో స్వదేశీ దర్శన్ 2.0 భాగంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించి పర్యట ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులు ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్‌ను వినియోగించవద్దని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతకు పర్యాటకులు సహకరించాలని స్పష్టం చేశారు. పద్మాపురం గార్డెన్, అరకు మ్యూజియంలో పర్యావరణ పరిరక్షణ మా బాధ్యత అంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఆశ్రమం పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. మెనూ అమలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మెనూను క్రమం తప్పకుండా అమలు చేయాలని చెప్పారు. మెనూ అమలులో నాణ్యతల పాటించాలని పేర్కొన్నారు. బేస్ లైన్ ఎగ్జామ్ ప్రకారం విద్యార్థులను ఏబిసిడి గ్రూపులుగా విభజించి సిడి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ టి డబ్ల్యూ ఓ మల్లికార్జున రావు, మ్యూజియం మేనేజర్ మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బుంజి బాబు, స్వదేశీ దర్శన్ కోఆర్డినేటర్ రత్నరాజు , గార్డెన్ సిబ్బంది మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రబ్బరు రైతుల ఆర్థిక అభివృద్ధికి చర్యలు :కలెక్టర్

విశాలాంధ్ర-రంపచోడవరం /మారేడుమిల్లి: ఏజెన్సీలోని గిరిజన రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మారేడుమిల్లి మండలం పూజారి పాకల రబ్బర్ ప్రాసెస్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వారితో పాటు రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పరిశీలించారు. ముందుగా రబ్బర్ పాలు ప్రాసెస్ పరిశీలించారు. అనంతరం రబ్బర్ రైతులతో కలెక్టర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ లోని రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రబ్బర్ ప్రాసెస్ యూనిట్ షెడ్లు, స్మోక్ రూములు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రబ్బర్ రైతులు ఒక ఐదుగురు సభ్యులను ఎంపిక చేసి సొసైటీగా ఏర్పడి అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. సొసైటీగా ఏర్పడిన సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి నేచురల్ ప్రొడక్షన్ ఫౌండేషన్ (యంసిఐసిడిపి) ద్వారా సుమారు 200 మంది సభ్యులు తాము ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు 10కోట్ల రూపాయలు మంజూరు చేయాలని సభ్యులు కలెక్టర్ వారి దృష్టికి పల్లాల రాజ్ కుమార్, దొరి సోమయ్య, రామిరెడ్డి, కథల మొట్టి రెడ్డి, గొర్లె చిన్న నారాయణరావు, గొర్లె మురళీకృష్ణ, గొర్లె అనిల్ ప్రసాద్, వి.జానకిరెడ్డి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. దీంతోపాటు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

రంపులలో డ్రైనేజీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని పెదవలస పంచాయితి రాంపుల గ్రామంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ పనులను స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ సమక్షంలో డ్రైనేజీ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ చెప్పగడ్డ ఆనందరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్, కూటమి నాయకులు భూమి పూజ నిర్వహించి డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ కాలువ వలన నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీరు బయటికి వెళ్తుందని స్థానికులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ఈ గ్రామంలో సిసి రోడ్డు లు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామనీ ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోతురాజు కృష్ణ,వైస్. సర్పంచ్ ఎల్ కుమారీ,రమేష్, సిరిబల రామారావు పంచాయతీ రాజ్ మండల ఇంజనీరింగ్ అధికారి జ్యోతి బాబు, కూటమి నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అల్పపీడన హెచ్చరికపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంపై వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి బీ శ్రీనివాసరావు అన్నారు. అల్పపీడనం కారణంగా వాతావరణ శాస్త్రవేత్తల సూచనల మేరకు గురువారం మండలంలోని కందుల గాది, మల్లవరం గ్రామాలలో గిరి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండిన వరి పంట కోతలను పొడిగించుకోవాలని, అదే క్రమంలో కోత కోసిన వరి ఫణలను కుప్పలుగా పెట్టుకొని తడవకుండా టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలని, వర్షపు నీరు పొలంలో నిలువ లేకుండా పొలం నుండి బయటకు పంపే ప్రయత్నం చేయాలని రైతులకు సూచించారు. 2024 రబీ పంట కాలానికి రాజ్మా పంటకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా క్రింద ఇన్సూరెన్స్ సదుపాయాన్ని రైతులు మీ పంటను ఈ పంటలో నమోదు చేసికొని ఎకరానికి 300/- ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని చెప్పారు. ఇన్సూరెన్స్ నమోదును దగ్గర లో ఉన్న మీ సేవ కేంద్రం వద్ద గాని, బ్యాంక్ వద్ద గాని పట్టాదారు పాస్ బుక్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ బుక్, వంట సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకువెళ్లి నమోదు చేసుకోవచ్చని రైతులకు ఆయన అవగాహన కల్పించారు.

వసంతం చేనేత హస్తకళల ప్రదర్శన

విశాలాంధ్ర-పాడేరు : క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీసీఏపీ) ఆద్వర్యంలో విశాఖలోని హెూటల్ గ్రీన్ పార్కు నందు "వసంతం" పేరిట హస్తకళలు, చేనేతలు ప్రదర్శనను డిసెంబర్ 1, 2 తేదీలలో రెండు రోజులు పాటు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 'వసంతం' ప్రదర్శన భారతీయ సంప్రదాయ కళలు, చేనేత వస్త్రాలు, హస్తకళల వారి నుండి సేకరించిన కళాత్మక వస్తువులను ముందంజలో ఉంచే ప్రయత్నం చేస్తుందన్నారు. వసంతం ప్రదర్శనలు గత ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తూ, ఈ ఏడాది విస్తృత శ్రేణిలో వివిధ ప్రాంతాల నుండి సేకరించిన అన్ని వయోవర్గాల వారికి అనువైన వస్త్రాలు, ఉపకరణాలు, గృహ అలంకరణ వస్తువులు వ్యక్తిగత సంరక్షణ సామాగ్రి వంటి ఎన్నోరకాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నదన్నారు. దేశం నలుమూలల నుండి ఆధునిక ఫ్యాషన్ వెల్లివిరిసే కాంచీపురం, గద్వాల్, చందేరి, అస్సాం, ఇల్లకల్స్ మొదలైన ప్రత్యేక చీరలను ఈ వసంతం ప్రదర్శనలో అందుబాటులో ఉంచామని, హస్తకళా నైపుణ్యతతో రూపొందించిన పోట్లీలు, హ్యాండ్ బ్యాగ్స్, పాదరక్షలు, గృహ అలంకరణ సామాగ్రి సహా విభిన్న తరహా ఉత్పత్తులు ఈప్రదర్శనలో లభిస్తాయని చెప్పారు.

పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండాలి : ఐటీడీఏ పీవో అభిషేక్

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం పరిశుభ్రంగా ఉంచుతూ పర్యాటకులను ఆహ్లాదకరంగా ఉండేవిధంగా చూడాలని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ సూచించారు. స్వచ్ఛత డ్రై కార్యక్రమంలో భాగంగా స్థానిక పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో ఆయన గురువారం సందర్శించి పరిశీలించారు. పర్యాటకులకు కావలసిన సౌకర్యాలపై స్థానిక అధికారులను, టూరిజం శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చాపరాయి నిర్వాహకులు, అక్కడ వ్యాపారం సాగిస్తున్న చిరు వ్యాపారులతో, అధికారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తిలకిత సందర్శిత పర్యాట కులు ఉపయోగించిన, చిరు వ్యాపారాలు ఉపయోగించిన మంచినీటి బాటిల్లు,కవర్లు రోడ్డుపై, జలపాతం ప్రదేశంలో పడవేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాపారాలు ఉపయోగించిన చెత్త చెదారాన్ని ఓకే చోట పోగు చేసేందుకు డస్ట్ బిన్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇక్కడ వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు పంచాయతీ ద్వారా ఆశీలు వేలంపాటను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, డిప్యూటీ తహశీల్దార్ ముజీబ్,పంచాయతీ కార్యదర్శి విజయ్, టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2 నుంచి పీఎల్ జీఏ వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-జి.మాడుగుల : డిసెంబర్ రెండో తేదీ నుంచి 8 వరకు మావోయిస్టు పార్టీ పిఎల్ జిఏ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల శబరి ఏరియా కమిటీ ఏరియా కార్యదర్శి అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ వార్షికోత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన కగార్ యుద్ధాన్ని తిప్పి కొట్టాలన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం యువతీ, యువకులు పి ఎల్ జి ఏ లో చేరాలని కోరారు. మావోయిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం పోరాడుతుదని, డిసెంబర్ రెండు నాటికి ఈ సైన్యం ఏర్పాటుచేసి 24 సంవత్సరాలు పూర్తవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా చర్ల శబరి ఏరియా వ్యాప్తంగా వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పది నెలల కాలంలో దేశవ్యాప్తంగా 254 మంది మావోయిస్టులు అమరులయ్యారని చెప్పారు. వారిలో 64 మంది గ్రామీణ ప్రజలతో పాటు, ఆరు నెలల పసికందును కూడా హత్య చేసినట్టు ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా తమకు మద్దతు ఇవ్వాలని, వార్షికోత్సవాలను విజయ వంతం చేయాలని కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు జనసేన వితరణ

విశాలాంధ్ర-కూనవరం : ఇటీవల చూచిరేవుల గూడెం గ్రామంలో అగ్నిప్రమాదానికి గురైఇళ్ళు దగ్ధం అయిన తెల్లం ముత్తయ్య కుటుంబానికి జనసేన పార్టీ వైస్ ఎంపీపీ బందారు సాంబ శివరావు ఆధ్వర్యంలో గురువారం వితరణ అందజేశారు. బాధితులకు దుప్పట్లు,25 కేజీల బియ్యం, కూరగాయలు, అందజేయడం జరిగింది. అదేవిధంగా మచ్చ వినయ్ ప్రసాద్ బాధితులకు 1000/-రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుంజా అనిల్, గండికోట పండు, లక్ష్మణ్, పెంకే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో 4 టన్నుల చెరకు దగ్ధం

విశాలాంధ్ర-సీతానగరం : చినబోగిలి రెవెన్యూ పరిదిలో తనపొలంలో విద్యుత్ వైర్ల షార్ట్ సర్క్యూట్ కారణంగా 4టన్నుల చెరకు కాలిపోయిందని రైతు దామినేని సతీష్ తెలిపారు. 3నెలల నుండి తన పొలంలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న సంగతిని ఏఈగారికి ఆఫీసుకి వెళ్లి చెప్పిన స్పందించలేదని రైతు తెలిపారు. నిన్నజరిగిన అగ్ని ప్రమాదంలో ప్రక్కన వరిచేలు కుప్పలు వేస్తున్న జనాలు చూసి ఆర్పారు కాబట్టి 4టన్నుల నష్టం జరిగిందని, లేదంటే పెద్దమొత్తంలో నష్టం జరిగేదని వాపోయారు. అధికారులు కాలిపోయిన తన పంటకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. దీనిపై ఏఈ జగన్మోహనరావు స్పందిస్తూ సమస్య దృష్టికి వచ్చిందని, పరిశీలించగా అయింది. 9మీటర్ల పోల్ అవసరం ఉన్నదని కాంట్రాక్టర్ ద్వారా తరలించి శుక్రవారం నాడు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలం జె .గోపాలపురం గ్రామానికి చెందిన ఊయక చంద్రశేఖర్(25), బచ్చల కురిమినాయుడు లు గురువారం ఉదయం ఆముదాలవలస వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన చంద్రశేఖర్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు కురిమినాయుడుకు తీవ్ర గాయాలు కావడంతో అతన్ని శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. ఈ ప్రమాదంలో మృత్ చెందిన గాయాల పాలెం కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన గురవుతున్నారని తెలిపారు ఈ సంఘటనపై ఆమదాలవలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గరుగుబిల్లి/బెలగాం : డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కెవిఎస్ పద్మావతి గరుగుబిల్లి మండలం రావుపల్లి సచివాలయంలో గురువారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ జరిపారు. అందుతున్న వైద్య సేవలు గూర్చి గర్భిణీ స్త్రీలను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ వెల్నెస్ సెంటర్‌లోగల రికార్డులను తనిఖీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంను సందర్శించి అక్కడి ఆరోగ్య సిబ్బంది పనితీరు, హాస్టల్ పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. వైద్యుల సందర్శన, రోగాల బారిన పడిన పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బంగారు భవిత కార్డులను పరీక్షించారు. అనంతరం గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది హాజరు డెలివరీ రూం మైంటైనెన్స్, డ్రగ్ వ్యాక్సిన్ వివరాలు ఆరా తీశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డా.కె.సాగర్ వర్మ, సూపర్వైజర్ రమణమ్మ, ఉదయ్ కుమారి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయించిన ఎరువుల డీలర్లపై చర్యలు

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలంలో శ్రీ కృష్ణా స్టోర్స్ మరియు బూర త్రినాధ ఎరువుల షాపులలో ఆకస్మిక తనిఖీ చేయగా సరియైన రసీదులు ఇవ్వకుండా రైతులకు ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు తెలిపారు. వీరికి ఎరువుల విక్రయం నిలుపుదల చేసినట్లుగా తెలిపారు .అంతేకాకుండా తగు చర్యల నిమిత్తం పై అధికారులకు నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. రసీదు ఇవ్వకుండా అమ్మటం ఎఫ్‌సిఓ 1985 క్లాస్ 5 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని రైతులకు గ్రామ వ్యవసాయ సహాయకుల పర్యవేక్షణలో ఎరువులు విక్రయించబడతాయని వ్యవసాయ అధికారి తెలిపారు. వ్యవసాయ అధికారితోపాటు గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ మరియు రాకేష్ పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్వీఎస్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణతో పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ మర్యాద పూర్వకంగా విజయనగరంలో కలిశారు. ఈసందర్భంగా రామకృష్ణతో జిల్లాలోని పలు సమస్యలను చర్చించారు. ప్రధానంగా జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా ఏనుగుల వలన ఆస్తి, పంట, ప్రాణ నష్టాలు జరిగాయని ఏనుగులను తిరిగి అడవిలోకి పంపే విధముగా ఏర్పాటు చేయించాలని, గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్లను వీధుల్లోకి తీసుకుని బకాయి వేతనాలు చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారికి 10వేల రూపాయలు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, బడిదేవర కొండ అనుమతులు రద్దు చేయించాలని కోరినట్లు కుమార్ తెలిపారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో చర్చిస్తానని రామకృష్ణ తెలిపినట్లు కుమార్ తెలిపారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చుదాం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్లాస్టిక్ రహిత పట్టణముగా పార్వతీపురాన్ని తీర్చే దిద్దుదామని మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసరాజు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం పురపాలక సంఘం పరిధిలో గల 21వ వార్డు లో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కమిషనర్ శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల వాతావరణంలో మార్పులు, ప్లాస్టిక్ సంచులు వాడడం వలన అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత సంచులను వినియోగించాలని ప్రజలు బాధ్యత వహించాలని తెలిపారు.అంతేకాకుండా ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తగా వేరుచేసి మున్సిపాలిటీ వారికి అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బడే గౌరునాయుడు శానిటేషన్ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు, మేస్త్రిలు, సచివాలయ సెక్రెటరీలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి విలువిద్య పోటీలకు గిరిజన విద్యార్థి హిమరక రక్షిత ఎంపిక

విశాలాంధ్ర- సీతంపేట : ఐటీడీఏ పరిధిలో గల ఏపీ ఆర్ బాలికల హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న హిమరక రక్షిత కేరళ రాష్ట్రంలో 29.11.2024 నుండి జాతీయ స్థాయిలో క్రీడల్లో విలువిద్య పోటీల్లో పాల్గొననుంది. ఈ విద్యార్థిని ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి సి రాహుల్ కుమార్ రెడ్డి ఏపీవో చిన్నబాబు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ

భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్దనున్న ఈవీఎం గోదాములను కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా గురువారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసి ఉన్న సీల్ వేయ బడిన తాళాలు, వెలుపల ఉన్న సీసీ కెమెరాల పనితీరును గమనించారు. ఈ సందర్భంగా భద్రతా సిబ్బందికి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేశారు. భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పూలే ఆశయసాధన కోసం పనిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : మహాత్మా జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆయన చిత్ర పటానికి పూలమాలనువేసి,జ్యోతిని వెలిగించి నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతీరావు పూలే వర్ధంతి కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం, మహిళల విద్య, అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో స్త్రీజనోద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, కలెక్టర్ కార్యాలయంలోని అన్ని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా వెంటనే ప్రకటించాలి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతంలో ఇటీవల కాలంలో ఎక్కువగా విష జ్వరాలు వస్తున్నాయి. వీటిని వెంటనే నిర్మూలించడం కోసం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజల ప్రాణాలకు కాపాడుతారని ఆరోగ్యశాఖ వారికి ట్రైబల్ రైట్స్ ఫారం, రాష్ట్ర అధ్యక్షులు, లోవరాజు విన్నవించుకోవడం జరుగుతుంది.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ క్రీడల్లో రెండోస్థానం సాధించిన అజయ్

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నరం అజయ్ ఇటీవల చిత్తూరు జిల్లా అరగొండలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ క్రీడలో ద్వితీయ స్థానం సాధించారని హెచ్ ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పిడి ముప్పాళ శ్రీనివాసరావును విద్యార్థి అజయ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇల్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు.

108లో మహిళ ప్రసవం

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలం మొట్ట వెంకటాపురం గ్రామానికి చెందినా పర్సుబోతు సన్యాసమ్మ 26 అనే మహిళ రెండవ కాన్పు పురిట నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108కి సమాచారాన్ని అందించారు సమాచారం అందుకున్న వీరఘట్టం 108 సిబ్బంది శ్రీనివాసరావు, చంద్రం హుటాహుటిన బయలుదేరి మొట్ట వెంకటాపురం గ్రామానికి చేరుకున్నారు బాధితురాలని అంబులెన్స్ లోనికి తీసుకొని బాధితురాల వివరాలను అడిగి తెలుసుకుని రిపోర్టుల్ని చూసి గ్రామం నుండి బయలుదేరితిని మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికం అవడంతో అంబులెన్స్ ను పక్కకు ఆపి డాక్టర్ ఆషిక్ సూచనలు మేరకు శ్రీనివాసరావు డెలివరీ చేశారు. అంబిలికల్ కార్డు మెడకు చుట్టుకుని ఉండడం చూసి ఈఎంటి చాకచక్యంగా తాడును జరిపి అంబులెన్స్‌లో డెలివరీ చేశారు. పండంటి ఆడబిడ్డ జన్మించింది.తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు తదుపరి వైద్యం కోసం పేషెంట్ బంధువులు ఇష్టపూర్వకంగా రాజం కేర్ ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగింది ఎందుకంటే ఈ డెలివరీ కేసు హై రిస్కు గనుక స్కానింగ్ రిపోర్టులో బేబీకి కిడ్నీ స్వెల్లింగ్ ఉన్నదని పేషంటు బంధువులు తెలియజేశారు అందువలన రాజాం కేర్ ఆస్పత్రిలో జాయిన్ చేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులు 108 సిబ్బంది శ్రీనివాసరావుని మరియు చంద్రంని అభినందించారు.

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
పేజి : 2
శుక్రవారం 29, నవంబరు 2024

మాకు ఉద్యోగ భద్రత కల్పించండి

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు రాష్ట్ర ఎస్.టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివీజీ శంకరావును కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా పోస్టులు డిఎస్సీలో కలిపారని అదే జరిగితే ఉద్యోగం కోల్పోయి కుటుంబాలతో రోడ్డున పడతామని ఆందోళన వ్యక్తం చేసారు. ఉద్యోగ భద్రత కల్పించాలని చైర్మన్ ను కోరారు. అలాగే ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు ఇస్తున్నట్లు జీతాలు ఇచ్చి సీ ఆర్ టీ లు గా గుర్తించాలని విజ్ఞప్తి చేసారు.

రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : ఐటిడిఏ పరిధిలోని గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ వుద్యోగులుగా గుర్తించాలని ప్రతిపాదిత మెగా డీఎస్సీలో గురుకుల ఉపాధ్యాయ పోస్టులను ఇప్పటికే పని చేస్తున్న వీరికే రిజర్వ్ చేయాలని డిమాండ్ చేస్తూ పార్వతీపురం ఐటీడీఏ వద్ద నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ బి వి రమణ పాల్గొని వారికి మద్దత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఐటిడిఏ పరిధిలోని గురుకుల పాఠశాలలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాలు చెల్లించకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగం రెగ్యులర్ అవు తుందనే ఆశతో పని చేస్తున్న వీరి పట్ల ఇంత నిర్లక్ష్యం ప్రదర్శించడం సరైన విధానం కాదని, వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రాబోయే మెగా డీఎస్సీలో ప్రస్తుతం వీరు పనిచేస్తున్న స్థానాలలో వీరికే రిజర్వ్ చేసి మిగిలిన ఖాళీలను మాత్రమే డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గురుకుల ఉపాధ్యాయులు చేస్తున్న న్యాయమైన పోరాటంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ పాల్గొని వీరి ఆందోళనకు మద్దతుగా వుంటుందని, మిగిలిన ఉద్యోగ సంఘాలను ఈ ఆందోళనలలో భాగస్వామ్యం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమస్యలపై గురుకులం రాష్ట్ర అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకొని పరిష్కారానికి కృషి చేయాలని లేనియెడల వీరి ఆందోళన మరింత ఉధృతమయ్యే పరిస్థితి నెలకొన్నదని హెచ్చరించారు లిఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు యూనియన్ నాయకులు దివాకర్, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

సిమెంట్ రోడ్లు, కాలువలను సీపీఎం పరిశీలన

విశాలాంధ్ర మక్కువ : మండలంలో సంబర పోలమాంబ వనం గుడి, అమ్మవారి గుడి పరిసర ప్రదేశాల్లో, అలాగే గ్రామంలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు కాలువలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ 2.40 కోట్ల రూపాయలతో సంబరపాలమాంబ గుడి ఆవరణ ప్రదేశాల్లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు కాలువలు రిటర్నింగ్ వాల్ పై అనేక అనుమానాలు ఉన్నాయని, ఆరోపణలు వచ్చాయని, ఈ సందర్భంలో పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ పనుల్లో సిమెంట్ రోడ్డు కింద వేసిన 40 ఎం ఎం మెటల్ రోడ్డు నాణ్యత సరిగా లేనట్టు ఉన్నదని అలాగే శంబర గోముకి నది ఒడ్డున నిర్మిస్తున్న ఆర్ఆర్ మేసంద్రి రిటర్నింగ్ వాల్ రాయి నాణ్యత సరిగా లేదని అన్నారు, ఎంతో ప్రతిష్టాత్మకంగా సంబరపాలమాంబ ఆవరణ ప్రదేశాల్లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు కాలువల పనుల్లో నాణ్యత లోపించిందని ఇసుక పాలు ఎక్కువ వేసి, సిమెంట్ పాల్లు తక్కువ వేస్తున్నారని అన్నారు ఉపాధి నిదులుతో నిర్మిస్తున్న సిమెంట్ పనులు ఎస్టిమేట్ అంచనాల ప్రకారం చెయ్యాలని డిమాండు చేశారు,అలాగే వనం గుడికి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీయకుండానే రోడ్డు నిర్మాణం చేశారని ఇంజనీరింగ్ అధికారులు అంత అవగాహన రాహిత్యంతో ఉండడం సరైనది కాదని రోడ్డు వేసిన తర్వాత విద్యుత్ స్తంబాలు తీస్తే మొత్తం రోడ్డంతా పాడవుతుందని దానికి ఎవరు సమాధానం చెప్తారని నిలదీశారు లేకపోతే విద్యుత్ స్తంభాలు తీయకుండా అలా వదిలేస్తే రోడ్డు వేసిన తరువాత భక్తులకి, ప్రజలకి ఎటువంటి ప్రయోజనం ఉండదని రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు చాలా ఆటంకంగా మారుతాయని వాటి వలన ప్రమాదాలు కూడా జరిగే పరిస్థితి ఉన్నదని అన్నారు రోడ్డు మధ్యన విద్యుత్ స్తంభాలు ఉంటూ రోడ్డు నిర్మాణం చేయించిన ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా విద్యుత్ స్తంభాలను పక్కకు తరలించి రోడ్డు నిర్మాణం నాణ్యతగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులపై మంత్రి సంధ్యారాణి ప్రత్యేక దృష్టి పెట్టి చేయించాలని అన్నారు రోడ్డు పనుల్లో నాణ్యత లోపించిన, విద్యుత్ స్తంభాలు తొలగించకపోయిన రానున్న రోజుల్లో ప్రజలను కదిలించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అల్లు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటీడీఏ వద్ద గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు దీక్షలకు మద్దతు తెలియజేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మలమన్మధరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్వతిపురం మన్యం జిల్లా రెండు ఐటిడిఏ పరిధిలో సుమారు 200 మంది రాష్ట్రంలో ఉన్న 1633 మంది గిరిజన గురుకులాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులను తొలగించి, ఆ పోస్టులను డీఎస్సీలో కలపాలని అనుకోవడం అన్యాయమని, గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని తొలగించడం అంటే వాళ్ల జీవితాలను రోడ్డుపాలు చేయడమే అని, ఇది మానవత్వ రహిత చర్య అని అన్నారు వీళ్లు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 పనిచేస్తున్నారు వీళ్ళకి టీజిటి 12000, పిజిటి 14000, జేఎల్ఎస్ 16000, పిఈటి 9500, పిడి12,000, చాలా తక్కువ వేతనం ఇచ్చి 16 గంటలు పని చేయించుకోవడం చాలా అన్యాయం సుమారు పది పదిహేను సంవత్సరాలుగా గురుకులంలో విద్యార్థులకు విద్యను అందిస్తూ వారి ఆరోగ్యాలు బాగోగులు చూస్తూ వాళ్ళు కుటుంబాలకు దూరంగా ఉండి వారు సేవలు 24/7 అందిస్తున్నప్పటికీ గత ఎనిమిది సంవత్సరాల నుండి జీతాలు పెరగని దయనందన స్థితిలో ఉన్నారు ఒకపక్క సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు గైడెన్స్ అమలు చేయాలని ఉన్నప్పటికీ అదేమీ పట్టించుకోకుండా ఈ విధంగా శ్రమ దోపిడీ చేస్తున్నారు. కాబట్టి వారి పోస్టులను డీఎస్సీలో కలప రాదని, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులందరినీ సీఆర్టీలుగా కన్వర్ట్ చేయాలని, 2022 పి ఆర్ సి ప్రకారం వారికి జీతాలు పెంచి కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని, అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వీలు చేస్తున్న పోరాటానికి సిఐటియు మన్యం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది ప్రత్యక్ష పరోక్షంగా వీళ్ళు పోరాటంలో భాగస్వామి అవుతుందని తెలియజేశారు.

డిసెంబర్ 4న పాడేరులో జరిగే సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-జిమాడుగుల : మండల కేంద్రంలో గోడపత్రిక విడుదల చేసినట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాగిన ధర్మన్న పడాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా మొదటి మహాసభ డిసెంబర్ 4. 5వ తేదీన పాడేరులో నిర్వహిస్తున్నాము. ఈ మహాసభ యొక్క సారాంశం . గడిచిన మూడు సంవత్సరాల లో జరిగిన ఉద్యమాలు పోరాటాలు వాటి ఫలితాలు చర్చించుకొని రాబోయే మూడు సంవత్సరాలలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు . జిమాడుగులు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కాఫీ రైతులు బకాయి సొమ్ము చెల్లించి గిట్టుబాటు ధర చెల్లించాలని. పి.వి.టి.జి. తెగలకు ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించాలని. ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని .ఆదివాసి మాతృభాష విద్య వాలంటరీను. అవుట్సోర్సింగ్. కాంట్రాక్టు. ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని .స్కీం వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని. గ్రామాల్లో సాగునీరు త్రాగునీరు రోడ్లు పింఛన్లు రేషన్ కార్డులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఫట్టాలు. అలాగే ఆదివాసు హక్కులు చట్టాలు రక్షణకై .తదితర సమస్యల పైన డిసెంబర్ 4 .5 తేదీల్లో పాడేరులో జరుగు సిపిఎం పార్టీ జిల్లా మొదటి మహాసభలకు చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని కావున డిసెంబర్ 4వ తారీఖున జరుగు బహిరంగ సభను మండలంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జగ్గం దొర దీనబంధు, వనుగు సన్యాసిదొర, ధనిల్, భాను, పాల్గొన్నారు.

మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించండి

ఉత్తరాంధ్ర పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి

విశాలాంధ్ర ముంచంగిపుట్టు : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 2025 మార్చిలో జరిగే ఎన్నికల్లో పిడిఎఫ్ (ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్) బలపరిచిన తనను మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి ఉపాధ్యాయులను కోరారు. గురువారం యూటిఎఫ్ మండల అధ్యక్షుడు సమరెడ్డి రాజు ఆధ్వర్యంలో ముంచింగిపుట్టు మండల పరిధిలో ఉన్న పలు పాఠశాలల్లో యుటిఎఫ్ నేతలతో కలిసి ఆమె పర్యటించారు. తొలుత జోలాపుట్టు జెడ్పి హెచ్ఎస్, టిడబ్ల్యూఎ ఇంగ్లీషు మీడియం పాఠశాలలతో పాటు లబ్బూరు, పనసపుట్టు ఆశ్రమ పాఠశాలల్లో పర్యటించి ఉపాధ్యాయులను కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి మొదటి ప్రాధన్యత ఓటువేసి తనను గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు-1,2. బాలికల-1,2 పాఠశాలలలో సందర్శించి ఆయా పాఠశాలల ఉపాధ్యాయు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల విజయనగరం జిల్లాలో మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర కార్యదర్శి వరకు పని చేసిన సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. తనను తొలి ప్రాధన్యత ఓటు వేసి తనను ఎన్నుకుంటే శాసన మండలి వేదికగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై గళం విప్పి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. మహిళనైన తనను శాసన మండలికి పంపించేందుకు అందరి సహకారం కావాలని, అందుకు 2025 మార్చిలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఉపాధ్యాయు లకు ఆమె విజ్ఞప్తి చేశారు. తొలి ప్రాదన్యత ఓటువేసి గెలిపించాలని ఉపాధ్యాయులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. ధర్మారావు, మండల ప్రధాన కార్యదర్సులు ఎస్.గోపి.ఆర్. పుండరి, దయానిదిలతోపాటు జి.మాడుగుల పెదబయలు మండల కార్యవర్గం గంగాధర్, జె.సత్యానారయణ, ఈశ్వర నాయుడు తదితరులు పాల్గోన్నారు.

గొప్ప సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సాంఘిక సంస్కరణ ఉద్యమంలో జ్యోతిరావు పూలే ముఖ్యమైన వ్యక్తి ఆయన అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు ఆయన కృషి వెలకట్టలేనిది అని పట్టణ జనసేన నాయకులు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన స్మరించుకుంటూ గురువారం పార్వతిపురం నియోజకవర్గ పిఓసి ఆదాడ మోహన్ రావు ఆదేశాలు మేరకు పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో పిన్నింటి జయకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పువ్వులతో నివాళు లర్పించి పూలే సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ వైస్ చైర్మన్ రెడ్డి కరుణ సీతానగరం మండల ప్రెసిడెంట్ పార్టీ పి.శ్రీను బలిజిపేట మండల కార్యక్రమాల వర్కింగ్, ప్రచార కార్యదర్శి రఘుమండల అప్పలనాయుడు పార్టీ నాయకులు దురగాసి రవి బొంగు సురేషు పిన్నింటి తులసీదాస్ తాళాబత్తుల శ్రీను సారిక శేఖరు ఐ.సుధా జవ్వాది దుర్గ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం : మండలం లోని పి.ఎర్ర గోండ గురుకుల కళాశాలలో గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా జరిపారు. ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ ఆధ్వర్యంలో పులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులే చేసిన సేవలు,రచించిన రచనలు,ఆయన నిరాడంబర జీవనం గురించి వివరించారు.కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రైతులు తుఫాను కారణంగా తాత్కాలికం కోతలు ఆపాలి

ఇంచార్జ్ తహసిల్దార్ శివయ్య

విశాలాంధ్ర-కొమరాడ : మరో 24 గంటల్లో తుఫాను కారంగా రైతులు తాత్కాలికంగా పండిన వరి కోతలు వాయిదా వేసుకోవాల్సిందిగా ఇప్పటికే కోసిన వరి దిబ్బలో వేసుకోవాలని లేదంటే తుఫాను కారణంగా రైతులు కోతలు తాత్కాలికంగా ఆపాలంటూ రైతులకు తాసిల్దార్ శివయ్య విన్నవించుకున్నారు ఈ సందర్భంగా ఆయన గురువారం మండలంలో రెండు రైస్ మిల్లులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఉన్నంత అధికారులు ఆదేశాల ప్రకారం రైస్ మిల్లు పరిశీలించడం జరిగిందని రైతులు పండించిన ధాన్యాన్ని ఇప్పటికే కోతలు నూర్పు పూర్తయ్యే దాన్యాన్ని రైతులు రైస్ మిల్లు ధాన్యాన్ని తరలించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల్లో నేరుగా రైతు ఖాతాలో నగదు జమ అవుతుందని ఆయన తెలిపారు అలాగే రైతులు దళారుల నుండి మోసపోకుండా ప్రతి ఒక రైతు అప్రమత్తంగా ఉండాలంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగితే మండల సంబంధించి అధికారులకు సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి శంకర్ రావు వీఆర్వో వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెగా డిఎస్సీ నుండి గురుకులం ఖాళీ పోస్టులు మినహాయింపు ఇవ్వాలి

- ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి
- సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్

విశాలాంధ్ర-పాడేరు : గిరిజన గురుకులంలో ఉన్న ఖాళీ పోస్టులను మెగా డిఎస్సీ నుండి మినహాయింపు ఇవ్వాలని సి.పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్ చేశారు. పాడేరు ఐ.టి.డి. ఏ వద్ద గిరిజన గురుకులం విద్య సంస్థల అధ్యాపకులు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని చేరుకుని పార్టీ మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ 13వ రోజులుగా రిలే దీక్షలు నిర్వహిస్తున్నఔట్సోర్సింగ్ టీచర్లు ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. గత 15 ఏళ్లుగా విద్యారంగంలో అన్ని శాంక్షన్ పోస్టుల్లో సీఆర్టీలు, అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరిని శ్రమ దోపిడీకి గురి చేస్తోందని తీవ్రంగా ధ్వజమెత్తారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా స్పందించ లేదన్నారు. గిరిజన గురుకులం ఖాళీ పోస్టులు భర్తీకి మెగా డిఎస్సీ లో విలీనం చేయడం తగదు అన్నారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ద్వారానే పోస్టు భర్తీ చేయాలని ఆయన కోరారు.రాజ్యాంగం కల్పించినహక్కులనే అమలు పరచలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. ఉద్యోగాలు సాగించే వరకు పోరాటం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోజన్న, చిన్నారావు,దాస్ వివిధ మండలా గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్లుపాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో మన్యం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-సీతంపేట : జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గిరిజన సంస్కృతి పరిశోధన మరియు శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా మరియు ఇతర పోటీల్లో సీతంపేట ఐటిడిఎ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం తన ఛాంబర్లో అభినందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల మెదడు చాలా చురుగ్గా పనిచేస్తుందని అన్నారు. క్రీడల్లో మరింత ఉన్నతంగా రాణించాలని క్రీడాకారులకు సూచించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడల విభాగంలో జావెలిన్ త్రో మరియు ఆర్చరీ క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సీతంపేట ఐటిడిఏ బాలికలు సాధించారు. వాలీబాల్ క్రీడా పోటీలో సీతంపేట ఐటిడిఎ బాలికలు ప్రథమ స్థానాన్ని సాధించారు. అదే విధంగా వ్యాసరచన పోటీల్లో సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన కె.దివ్య ద్వితీయ స్థానం, నేలబొంతు ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎస్ వర్షిత తృతీయ స్థానం సాధించారు. పెయింటింగ్ పోటీల్లో హడ్డుబంగి ఆశ్రమ పాఠశాలకు చెందిన వి.మౌనిక ప్రథమ స్థానం, సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎస్. రూప ద్వితీయ స్థానం సాధించారు.వకృత్వ పోటీల్లో చిన్నబగ్గ ఆశ్రమ పాఠశాలకు చెందిన బి.ప్రకాష్ ప్రథమ స్థానం సాధించారు.మొత్తంగా క్రీడల విభాగంలో చాంపియన్ షిప్ ను, ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సీతంపేట, ఐటిడిఎ విద్యార్థులు కైవసం చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, ఏవో సునీల్, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1నుంచి రెండుపూటలూ కళాశాలలు నిర్వహించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : డిసెంబర్ ఒకటి నుంచి జిల్లాలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రెండు పూటలా నిర్వహించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరఘట్టంలో కూడా రెండు పూటల కళాశాల నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యాధికారిని డి. మంజులవీణ తెలిపారు. జిల్లాలో షిఫ్ట్ పద్ధతిలో నడుపుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరఘట్టమని తెలిపారు. దీంతో ఆకళాశాలలో కూడా రెండు పూటల నిర్వహించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల అనుసరించి పరీక్షలు సమీపిస్తున్న తరుణములో విద్యార్థులకు స్టడీ అవర్స్, సబ్జక్ట్స్ పై రివ్యూ చేయుటకు, ప్రత్యేక తర్ఫీదు ఇచ్చుటకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలియజేశారు. డిసెంబర్ 1నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటలా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు, వారితల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి వారి పిల్లలను విధిగా ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరైనట్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.జి.వి ఎస్ త్రినాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు నిషేధం... అమ్మితే జరిమానా

పంచాయతీ అధికారులు ప్రచారం

విశాలాంధ్ర-జీకే వీధి : జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ప్లాస్టిక్ కవర్లు నిషేధిస్తున్నామని డిసెంబరు 1 నుండి పూర్తిగా నిషేధించబడుతుందని గ్రామ పంచాయతీ డిడిఓ సెక్రటరీ కీట్లంగి బాలకృష్ణ, జె.పాపారావు ఈవోపీఆర్ ఆర్డి, మధుసూదన్‌రావు మండల వ్యవసాయ అధికారి, అన్నారు. గురువారం గూడెం సంత మార్కెట్లో ప్రజలకు, దుకాణదారులకు, వ్యాపారస్తులకు ప్లాస్టిక్ కవర్ నిషేధంపై క్లుప్తంగా వివరించి, జ్యూట్ బ్యాగులు అమ్మాలని నోటీసులు ఇవ్వడం జరిగింది. డిసెంబర్ ఒకటో తేదీ నుండి ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని వాడిని ఎడల జరిమన విధించబడుతుందని ప్రచారం నిర్వహించారు. అనంతరం నాలుగు రోజుల క్రితం కట్ చేసిన చేపలు అమ్మడం చూసి వాటిని అమ్మరాదని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-మక్కువ : మండలం మార్కొండపుట్టి గ్రామంలో గిరిజన శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశాలతో మక్కువ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేణు గోపాల్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులను మిల్లర్లు చేసిన దోపిడీకి చాలా వరకు నష్టపోయారని అన్నారు. ఇకపై అలాంటి సమస్యలు లేకుండా రైతులకు న్యాయం చేకూరే విధంగా వెలుగు, వ్యవసాయ సిబ్బంది, అధికారులు చొరవ చూపాలని అన్నారు. మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యా రాణి ప్రత్యేక చొరవ తీసుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఎక్కడా లేని విధంగా కేవలం మక్కువ మండలంలో 12 కేంద్రాలకు మాత్రమే వెలుగు ద్వారా కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల అగ్రికల్చరల్ అధికారి శ్రీనివాసరావు గారు, వెలుగు సిబ్బందితో పాటు నాయకులు బొంగు వాసుదేవరావు, చొక్కాపు బుచ్చినాయుడు, సర్పంచి, ఎంపీటీసీ, మండలంలో 21 గ్రామ పంచాయితీల మాజీ సర్పంచ్లు, సర్పంచ్లు, ఎమ్.పి. టి. సి.లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

ట్రాక్టర్‌ను దగ్ధం చేసిన మావోయిస్టులు

విశాలాంధ్ర-చింతూరు : చతిస్గడ్ రాష్ట్రంలోనీ సిరి శెట్టి బ్లాక్‌లోనే గండగ్ పారా గ్రామంలో గురువారం మావోయిస్టులు ట్రాక్టర్ ను దగ్ధం చేశారు. ఓ యజమాని ఇంటి ముందున్న ట్రాక్టర్‌ను దగ్ధం చేశారు. కారణాలు తెలియాల్సి ఉంది. ఈవిషయమై అధికారులు ఎవరూ ధ్రువీకరించలేదు.

ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంగవరం : ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రతినెల 29వ తేదీన మోహనాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు బి కాటంరెడ్డి, కార్యదర్శి పొత్తూరు వెంకటకృష్ణలు ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఉచితంగా విశాఖపట్నం తీసుకువెళ్లి సస్త్ర చికిత్సలు చేయించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని మోహనపురం గ్రామ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి ఎంఈఓ త్వరితగతి చొరవ చూపాలి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని నిర్మాణం అవుతున్నా ఏకలవ్య పాఠశాల త్వరితగతిన పూర్తి చేసేందుకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) చర్యలు తీసుకొని త్వరగా ప్రారంభించే ప్రక్రిను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లలని ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుమంత్ కుమార్ సింగ్ ఎంఈవో శెట్టి. సుందర్రావును కోరారు. ఈసందర్భంగా దుంబ్రిగుడలోని ఎంఈవో కార్యలయంలో వారు కలిసి మాట్లాడారు. స్పందించిన ఎంఈవో కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి త్వరితగతన నిర్మాణాలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొని పర్యవేక్షించేందుకు తమ సిబ్బంది ముందుకు ఉందని అన్నారు. ఏకలవ్య పాఠశాలలో విద్యా ఎంతో మేరుగుగా ఉందని ప్రమాణాలతో కూడిన విద్యాను అంతర్ రాష్ట్ర ఉపాధ్యాయ సిబ్బంది భోదిస్తున్నారని గిరిజన విద్యార్థులకు హింది, ఇంగ్లీష్ బాషల పట్ల పూర్తిగా పరిజ్ఞానం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి.మురుగేష్, పాఠశాల చైర్మన్ కామేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పశుగణన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పసు వైద్యాధికారి రాజేష్, సర్పంచ్ కి మూడు సత్యనారాయణ

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో వివిధ గ్రామాల్లో పశు గణన చురుగ్గా కొనసాగుతుందని పశు వైద్యాధికారి రాజేష్ అన్నారు గురువారం శరభన్నపాలెం గ్రామంలో పశు గణన వాల్ పోస్టర్లును స్థానిక సర్పంచ్ కిముడు సత్యనారాయణ చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ పశు గణాలలో భాగంగా తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా ఏఏ గ్రామాల్లో జంతు సంపద ఉందో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పశు గణన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల సహకారంతో సీతానగరం, చినభోగిలి కూడలిలో నిఘా నేత్రాలు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద, చినభోగిలి కూడలివద్ద స్థానికుల సహకారంతో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ రాజేష్ తెలిపారు.వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు జరిగే సమయంలో దొంగతనం జరిగే సమయంలో వాహనాలను వ్యక్తులను గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని రాష్ట్రీయ రహదారికి పక్కన ఉన్న అన్ని గ్రామాల్లో స్థానికుల సహకారంతో నిఘానేత్రాలు ఏర్పాటుకోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాలమేరకు ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంను గురువారంనాడు సీతానగరంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సైరాజేష్ మాట్లాడుతూ వాహనములను నడిపేవారు పరిమితికి మించి ప్రయాణం చేయరాదని, నిర్ణీత వేగముతో ప్రయాణముచేసి రోడ్డు ప్రమాదములను నివారించాలన్నారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అక్కడ ఉన్న ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు .ప్రతిఒక్కరూ మద్యం తాగి వాహనమును నడపరాదని, రోడ్డు నియమ నిబంధనలు, సూచనలు పాటించి ప్రమాదముల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు వాడకం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఎస్సై అమ్మనరావు తెలిపారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని, అన్ని రంగాల్లో ముందుండాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశాంత్ జన, వైస్ ప్రిన్సిపల్ వి.ప్రభాకర్‌రావు, కళాశాల సిబ్బంది పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయితీలో పరిశుభ్రం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : పంచాయితీలో సర్పంచ్ గొల్లపూడి రమణి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనముతో పరిశుభ్రం పనులు ప్రారంభించారు. పంచాయతీలో వీది రోడ్లలో, స్మశానాల్లో, అంగన్‌వాడీ సెంటర్‌లో, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని తొలగించి, ట్రాక్టర్ ద్వారా ఆ చెత్తను బయటకు తరలిస్తున్నామని మండల టిడిపి అధ్యక్షుదు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు, చెత్తను తొలగించిన అనంతరం పంచాయితిలో డ్రైనేజి పూడికను తీస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.

29న మండల టీడీపీ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-జి.మాడుగుల : తెలుగుదేశం పార్టీ ఈనెల 29న అత్యవసర సమావేశం జరుగుతుందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంజరి చిరంజీవి నాయుడులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి పాల్గొంటారని కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయతీ స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్చార్జీలు అలాగే మండల అనుబంధ సంఘాలు ,వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీమల కొండబాబు కోరాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజుమాస్టారుకు అశ్రునివాళులు

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలోని వంతరాంగ్రామానికి చెందిన బెవరరాజు మాస్టారూ బుదవారం రాత్రి గుండె పోటుతో అకాల మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మండలంలోని ప్రజా ప్రతినిదులు, నాయకులతో పాటు కలిసి వంతరాం గ్రామానికి వెళ్లి దివంగత రాజు మాస్టారు పార్థీవ దేహానికి నివాళులర్పించి కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. మంచి వ్యక్తిని కోల్పోవడం జరిగిందన్నారు. ఆతని భార్య బెవర హేమలత మండల వైస్ ఎంపిపిగా ఉన్న సంగతి తెలిసిందే. ఆమెను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపిపి నాగమణి, జడ్పిటిసి ఏ రవికుమార్, వైస్ ఎంపిపి వెలిది సాయిరాం మండల ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

ఫ్లైఓవర్ వంతెనపై గోతులు పూడ్చండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణంలోని ఫ్లైఓవర్ వంతెనపైన, ప్రధాన రహదారిరోడ్డులో ఉన్న గోతులు,గుమ్ములను ప్రభుత్వం విడుదల చేసిన నిదులతో రిపేర్లు చేయాలని రోడ్లు భవనముల శాఖ అధికారులనుపట్టణ సిపిఎం కార్యదర్శి గొర్లి వెంకటరమణ పట్టణ కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, సంచాన ఉమా, పడాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. వంతెనపై, బైపాస్ రోడ్‌లో శిరిడి సాయిబాబా గుడి ఆవరణలో, పాలకొండ రోడ్ హనుమాన్ జంక్షన్ వద్ద, రాయగడ రోడ్డు కొత్తవీధివద్ద గోతులు గుమ్ములు ఉన్నాయని వీటివలన వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా ఉందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. కావున ప్రభుత్వం వారు రోడ్లు రిపేర్ల పనులకు మంజూరు చేసిన నిధులతో ఈ రిపేర్లు చేయాలని కోరారు.

రంగురాళ్ల క్వారీలో నిరంతరం గస్తీ

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం దామన్నపల్లి పంచాయితీ పరిధిలో సిగనాపల్లి రంగురాళ్ల క్వారీలో త్రవ్వకాలు చేపడితే చట్టపరమైన శిక్ష తప్పదనీ పెదవలస రేంజ్ ఆఫీసర్ శివరంజని అన్నారు. గురువారం దొడ్డికొండ గ్రామంలో రంగురాలు క్వారీ తవ్వకాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఎవరైనా రంగురాళ్లు తవ్వితే చట్టపరమైన శిక్ష కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది దొడ్డి కొండ గ్రామంలో నిరంతరం సిబ్బంది గస్తీ తిరగడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ నూకరాజు గార్డు గోపి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణపై పటిష్ట చర్యలు : సిఐ హిమగిరి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : గిరిజన గ్రామాల్లో గంజాయి సాగును పూర్తిస్థాయి నియంత్రణపై పటిష్ట చర్యలు చేపడుతున్నామని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ హిమగిరి చెప్పారు. మండలంలోని అమలగుడ, బీజుమరవలస, కింజేరు, వసబంద, బీజుమరవలస గ్రామాల్లో సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ కెమెరాలతో గురువారం సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ హిమగిరి మాట్లాడారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకు సర్కిల్ పరిధి గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు మూలలు లేకుండా చూడాలన్నదే ఎస్పీ లక్ష్యమన్నారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. గంజాయి సాగు, రవాణా చట్ట విరుద్ధమన్నారు. గంజాయి సాగు చేస్తే అటువంటి వారికి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, రేషన్, ప్రభుత్వ పథకాలు, సాగు భూములను స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి సాగు విడనాడి ప్రత్యామ్నయ వంటల సాగును చేపట్టి ఆర్థికంగా ఎదగాలన్నారు. గ్రామల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు నివేదికను అందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో గౌడవలు, తగదాలకు స్వస్తి చెప్పి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటనీ, రెవెన్యూశాఖ అధికారులు, మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గోకులాలు త్వరితగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలో గోకులాల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీడీవో పాండ్రంగి త్రివిక్రమ రావు తెలిపారు. గురువారం మండలంలోని బుడ్డిపేట, సీతానగరంలో నిర్మిస్తున్న గోకులాలను సందర్శించారు. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అనంతరం పలు గ్రామాల్లో జరుగుతున్న హౌస్ హెాల్డ్ సర్వే జియో టాగింగ్‌ను పరిశీలించి సచివాలయ సిబ్బంది వాటిని కూడా శాతం పూర్తిచేయాలన్నారు . ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి పెన్షన్ల పంపిణీపై అన్నిఏర్పాట్లు పూర్తి : డిసెంబర్ 1 ఆదివారం కావడంతో రేపు శనివారంనాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెంచల పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ త్రివిక్రమరావు తెలిపారు. శనివారం తెల్లవారుజామున 5 గంటల నుండి సచివాలయం సిబ్బంది పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు కూడా పరివేక్షణ చేస్తారనితెలిపారు. ఇది ఎలా ఉండగా నేడు శుక్రవారంనాడు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పల్లె నిద్ర చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రూపొందించిన పలుఅంశాలను పర్యవేక్షించాలని తెలిపారు.

టోకూరు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ సందర్శన

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో తోకూరు గ్రామ సచివాలయంలో అనంతగిరి ఎంపీడీవో ఏవి కుమార్ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ, సచివాలయం సిబ్బంది అందరు కూడా ప్రతి రోజు ఉదయం సాయంత్రం ఇన్ టైమ్ ఔట్ ఆన్లైన్ విధానంలో హాజరు తప్పనిసరి వేయాలి విధులు పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవోచూసించడం జరిగింది అలాగే ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలు అయిన ఎన్ ఎంపీసీఎల్ (మొబైల్ ,ఆధార్ ,అకౌంట్ లింకేజి) పై సిబ్బంది అందరు కూడా దృష్టి పెట్టాలన్నారు అలాగే హౌస్ హెాల్డ్ జియో టాగింగ్ సర్వే కూడా తొందరగా పూర్తి చేయాలి నీ పై రెండు సర్వేలను తేది.30.నవంబర్ 2024 లోపు సర్వే పూర్తి చేయాలి ఆలస్యం చేసిన వారు తగు వివరణ ఇవ్వవలసి ఉంటుందనీ సూచించరు.అనంతరం టోకూరు గ్రామ సచివాలయం వద్ద గల ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి ఆధార్ కార్డు అప్డేట్,బయోమెట్రిక్ అప్డేట్ , డెమోగ్రాఫిక్ అప్డేట్ మొదలగు సేవాల పై సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ బాధ్యత తీసుకొని ఆధార్ సేవలు ప్రజలందరికి అందేలా సిబ్బంది ద్వారా సమాచారం ఇవ్వాలఅన్నారు ఎవరు కూడా ఆధార్ కార్డు అప్డేట్,న్యూ ఎన్రోల్మెంట్ బయోమెట్రిక్ అప్డేట్ మొదలగు విషయంపై ఇబ్బంది పడరాదని ఆమేరకు సచివాలయం సిబ్బంది అందరు కూడా దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిదంగా పెన్షన్ పంపిణీ కి సంబంధించి డిసెంబర్ 1 వ తేది సెలవు దినం కావున ప్రభుత్వ ఆదేశాలు మేరకు ముందుగానే అనగా నవంబర్ 29 వ తేదిన బ్యాంక్ నుండి డ్రా చేసి నవంబర్ 30 వ తేదిన ఉదయం 5 గంటలలోపు అన్ని సచివాలయంలో కూడా పంపిణీ ప్రారంభం కావాలి. పంచాయితీ కార్యదర్శులు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, సిబ్బంది అందరూ పెన్షన్ పంపిణీ డైవెసలు సిద్ధం చేసి పంపిణీ రోజు ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చేసి మన మండలాన్ని ముందువరుసలో నిలపాలని తెలపడమైనది.

ముడుపుల పూజలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-సీతానగరం : శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వేకువజాము నుండి రాత్రివరకు ముడుపుల పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, పీసపాటి రామానుజాచార్యులు తెలిపారు. కార్తీక మాసం చివరివారం కావడంతో భక్తులుతెచ్చిన వివిధరకాల పూలదండలు,పూలు స్వామివారిని పెద్ద ఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీని భక్తులుభక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో స్వామివారికి పూజలు చేసి, స్వామివారు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారు. నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ 27సార్లు ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక వరుసుగా రెండోవారం ముడుపుల పూజలో పాల్గొనగా, జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎన్ రాణి, నోడల్ అధికారి రాజ్యలక్ష్మిలు మొదటిసారి ముడుపులపూజలలో పాల్గొన్నారు. వారితోపాటు ఆలయధర్మకర్త చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులు, పురప్రముఖులు సాల హరిగోపాలరావు, సేవకులు పాల్గొన్నారు.

మండల కేంద్ర అభివృద్ధికి జనసేన కృషి

విశాలాంధ్ర-దేవిపట్నం : పోలవరం ముంపుతో దేవీపట్నం నుంచి మండల కేంద్రంగా మారిన ఇందుకురుపేట గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని మండల జనసేన పార్టీ అధ్యక్షులు శారపు వెంకట రాయుడు అన్నారు. గ్రామంలో పెరుగుతున్న జన సాంద్రతకు అనువుగా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి చేయాలనీ పలు చోట్ల సిసి రోడ్లు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కూటమి నాయకులతో చర్చించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని మండలంలో పలు సమస్యల పరిష్కరానికి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, పంచాయతీ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ని కలిసి తెలియచేస్తామని ఇందుకూరుపేట సచివాలయ సెక్రటరీ గారికి అధికారకంగా మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కర్రీ మహేష్ సీనియర్ నాయకులు కొమరం దొరబాబు, కారం దుర్గాప్రసాద్, సారపు ఉదయ్ కిరణ్ దొర పాల్గొన్నారు.

ఉపాధి పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహణ

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పి.డి డాక్టర్ డి.వి విద్యాసాగర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. ఈ ప్రజావేదికలో అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలో చేపట్టిన వివిధ పనులపై నివేదికను చదివి వినిపించారు. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా వేతనాల రూపంలో 24 కోట్ల 7 లక్షలు, సామగ్రి చెల్లింపుల్లో 96 లక్షల 22వేలు కాగా మొత్తం 25 కోట్లు 3లక్షల రూపాయిలు చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ద్వారా 9 కోట్లు 93లక్షల 47వేలు, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ద్వారా 15 కోట్లు 22 లక్షల 56వేలు, సర్వ శిక్ష అభియాన్ ద్వారా 10లక్షల 96వేల రూపాయిలు చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలో అన్ని పంచాయితీలలో కలిపి రికవరీ అమౌంట్ రూ.33,816లు అలాగే అపరాధ రుసుము రూ. 27,200 ప్రిసైడింగ్ అధికారి రికవరీ కి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. అలాగే ప్లాంటేషన్ లో బాగంగా మొక్కలు చనిపోయిన వాటి స్థానంలో కొత్తగా ప్లాంటేషన్ చేయించాలని ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవీవో నిర్మలా దేవి, ఎడివివో వెంకటేశ్వరరావు, ఎపిడి కె.శ్రీనివాస, ఎంపిడిఓ శ్రీసాయిహర్ష, పీఆర్ ఏఈ పీఆర్ ట్రైబల్ వెల్ఫర్ ఏఈ, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపీఓ సంగమ్ నాయుడు, సిబ్బంది , మండలంలో ఎంపీటీసీలు,సర్పంచ్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలను పూర్తిస్థాయిలో పక్కాగా అమలు జరపాలి : డాక్టర్ టి.జగన్మోహనరావు

విశాలాంధ్ర-మక్కువ : ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో పక్కాగా అమలు జరపాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ మేరకు మండలంలో మార్కొండపుట్టి హెల్త్&వెల్నెస్ కేంద్రం,శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలించారు.ఆరోగ్య కేంద్రాల పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ప్రతీ రోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు? వారి ఆరోగ్య సమస్యలు,చికిత్సా వివరాలు పరిశీలించి రోగ నిర్ధారణ స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. మందులు,డయగ్నోస్టిక్స్ లభ్యత వాటి నిర్వహణ రికార్డులు తనిఖీ చేశారు. తక్కువ కాల పరిమితి గల మందులను ముందుగా సద్వినియోగం చేయాలని ఆదేశించారు. దీర్ఘ కాలిక వ్యాధులను గుర్తించే ఎన్సిడి సర్వే మరియు స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు ఏ మేరకు పూర్తి చేశారో ఆరా తీశారు. వెల్నెస్ కేంద్రం లో టెలీ మెడిసిన్ సేవల పై ఆరా తీసి అంతర్జాలంలో పరిశీలించారు. గ్రామాలలో నీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలనీ,ఏదైనా ప్రమాద సంకేతాలు గుర్తిస్తే సత్వరమే చికిత్స అందేటట్లు చూడాలని కోరారు. ఆరోగ్య పర్యవేక్షకులు క్షేత్ర స్థాయిలో సందర్శిస్తూ ప్రజారోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వైద్య సిబ్బందితో సమీక్షించి విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్, హిమోగ్లోబిన్ పరీక్షల వివరాలపై ఆరా తీశారు, విద్యార్థులకు ఆరోగ్య అవగహన కల్పించారు.

పరికరాల కోసం ప్రత్యేక శిబిరాలు

విశాలాంధ్ర-బెలగాం : విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ఏర్పాటు చేసిన శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అలిమ్ కో సంస్థ సౌజన్యంతో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో గురువారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిబిరానికి హాజరైన దివ్యాంగులు, వయోవృద్ధులతో మమైకమయ్యారు. వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో ఎంపికైన వారికి పత్రాలను పంపిణీ చేసారు. నెల, రెండు నెలల్లో పరికరాలు వస్తాయని వాటిని అప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా యంత్రాంగం దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ వారి వైకల్యాన్ని గుర్తించి వారి రోజువారీ సాధారణ జీవతం సాఫీగా కొనసాగించేందుకు సహాయక సామగ్రిని అందజేస్తోంది. భామిని మండలంలో ఈ ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన ఆశావాహ బ్లాక్ కింద 147 మంది అభ్యర్థులకు రూ.28 లక్షల విలువైన పరికరాలు పంపిణీ చేసారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని ఇతర ప్రాంతాలలో గుర్తింపు శిబిరాలను నిర్వహించాలని జిల్లా యంత్రాంగం ఆలోచించింది. ఈ మేరకు భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన హైదరాబాద్ ఆధారిత అలిమ్ కో (ఆర్టిఫిషియల్ లింబ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ) సహకారంతో ఈ నెల 26న సాలూరులో, 27న పాలకొండలో, 28న పార్వతీపురంలో శిబిరాలను ఏర్పాటు చేసింది. 29న కురుపాంలో ఏర్పాటు చేస్తుంది. దివ్యాంగ అభ్యర్థులను పరీక్షించి, వారి వైకల్యానికి అవసరమగు పరికరానికి ఎంపిక చేసి వారికి ఉచితంగా పరికరాలు సరఫరా చేయడం జరుగుతుంది. బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్, సాధారణ ట్రైసైకిల్స్, వీల్ చైర్, చంక కర్రలు, కాలిపర్స్ లు, కృత్రిమ భాగాలు, స్మార్ట్ కేన్, బ్రెయిలీ కిట్, స్మార్ట్ ఫోన్, వినికిడి సాధనాలతో సహా వివిధ పరికరాలు అందించడం జరుగుతుంది. 60 ఏళ్ల పైబడిన వృద్ధుల కోసం రాష్ట్రీయ వయో శ్రేష్ఠ యోజన పథకం కింద చంక కర్రలు, చక్రాల కుర్చీలు, వినికిడి పరికరాలు మొదలైనవాటిని పంపిణీ చేయుటకు గుర్తించడం జరుగుతుంది. గుర్తింపు శిబిరాలకు లబ్ధిదారుల నుంచి మంచి స్పందన లభించింది. సాలూరులో 82 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు. వారికి సుమారు రూ.17.18 లక్షల విలువగల పరికరాలు అందనున్నాయి. పాలకొండలో 75 మంది ఎంపిక అయ్యారు. వారికి రూ.11.87 లక్షల విలువ గల పరికరాలు అందనున్నాయి. పార్వతీపురంలో జరిగిన శిబిరానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరయ్యారు. కురుపాంలో మంచి స్పందన రాగలదని ఆశిస్తున్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కవిత, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి రమేష్ రామన్, అలిమ్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలం లోని పెద్దమట్టపల్లి పంచాయతీ పరిధిలోని పెద్ద మట్టపల్లి గ్రామంలో ఏవో రఘు కుమార్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రం స్థానిక తహసీల్దార్ సరస్వతి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు. పంటను దళారులకు అమ్ముకొని, వారి చేతిలో మోసపోవద్దని అని అన్నారు. వరి ధాన్యం కామన్ రకం ఎం టి యు 11 21 రకం గల క్వింటా ధాన్యం 2300/-రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతు సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రఘుకుమార్, తహసీల్దార్ సరస్వతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, అగ్రికల్చర్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమర్థవంతంగా పనిచేయాలి

విశాలాంధ్ర-వై.రామవరం : పాఠశాలల రికార్డుల నిర్వహణలో ఉపాధ్యాయులు సమర్థవంతంగా పనిచేయాలని ఎంఇఓ తాతబ్బాయి దొర అన్నారు. గురువారం ఎంఇఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఆధార్‌కు సంబంధించి అపార్ ప్రక్రియను, పెండింగ్ వివరాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు పనులలో పూర్తి కానీ వాటిని పరిశీలించాలన్నారు. ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2 మార్కుల వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల రికార్డులు సక్రమంగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ పీడీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని 1వఅంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎన్.రాణి గురువారంనాడు ఆకస్మిక తనిఖి చేశారు. కేంద్రంలో విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరును, కేంద్రమునకు సంబంధించి రికార్డులను, స్టాక్ నుక్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారము అందుతున్నదీ లేనిది ఆరా తీశారు. సీతానగరంలోని ఈకేంద్రం మోడల్ కేంద్రముగా ఉండడంతో, మిగిలిన కేంద్రాలు కూడా ఇదే తరహాలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు ఐసిడిఎస్ కు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు అందజేస్తున్న పౌష్టికాహారం తదితరవాటిని సకాలంలో అందజేయాలన్నారు. కేంద్రంలో మరుగుదొడ్లను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన విధానంలో అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో పచ్చదనంతో పాటు మొక్కల నాటడం కూరగాయలు పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. దీంతోపాటుసుందరంగా ఉంచాలన్నారుకేంద్రం పనితీరుపై ఆమెసంతృప్తి వ్యక్తంచేశారు. ఆమెవెంట జిల్లా నోడల్ అధికారి ఎస్. రాజ్యలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు ఎం శైలజ, ఎం.సునీత, అలజంగి లక్ష్మి, హెల్పర్ జ్యోతి పాల్గొన్నారు.

కలెక్షన్ సెంటర్లు ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయి : ఐటీడీఏ పీవో అభిషేక్



విశాలాంధ్ర-దుంబ్రిగుడ : రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్లో సరుకులు నిల్వ ఉంచి మార్కెట్లో ధర పెరిగిన తర్వాత విక్రయిస్తే ఆర్థికంగా రైతులుతోపాటు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని ఐటీడీఏ పిఓ అభిషేక్ చెప్పారు. మండల కేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్ ను పిఓ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ ఉంచి ఉన్న రాజ్ మాతోపాటు పలు రకాల పంటలను ఆయన పరిశీలించారు.3182 కిలోల సామ పంటను కిలో రూ 33తో సభ్యులు కొనుగోలు చేసిన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యతగా తయారుచేసి విక్రయించడానికి సామబియ్యం యంత్రాల పరికరాలను, రాగులు పిండి యంత్రాల పరికరాలతో పాటు ప్యాకింగ్ పరికర యంత్రాలను కూడా కొనుగోలు చేసి ఇస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఏపిఎం , రైతు ఉత్పత్తిదారుల కమిటీ సభ్యులు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

మారిషస్ పైనాపిల్ ద్వారా అధిక లాభం

ఐటిడిఎ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర- సీతంపేట: మారిషస్ పైనాపిల్ మొక్కలను పైలట్ ప్రాజెక్టు కింద సీతంపేట, భామిని మండలాల్లో గిరిజన రైతులకు పంపిణీ చేసిన మారిషస్ పైనాపిల్ మొక్కలను ఐటిడిఎ పివో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. పులిపుట్టి పంచాయతీ ఇప్పగూడ గ్రామంలో మారిషస్ పైనాపిల్ మొక్కలను పరిశీలించి, మొక్కల ఎదుగుదలకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఐటిడిఎ ద్వారా పంపిణీ చేసిన మారిషస్ మొక్కలు సజీవంగా ఉన్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. దాంతోపాటు పంటను పండించే విధానాలను అడిగి తెలుసుకున్నారు.ఈ మారిషస్ పైనాపిల్ రకం ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందని అన్నారు. సీతంపేట ఐటీడీఏ ద్వారా 358 మంది రైతులకు 73 ఎకరాలకు గాను 5,89,510 మొక్కలను గిరిజన రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీహెచ్ వో ఎస్.వి.గణేష్, సీతంపేట హెచ్ వో పి.జయశ్రీ, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ దివాకర్, రైతులు తోట మొఖలింగం, కుమార్, దశమమ్మ, సింహాచలం, వెలుగు అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం ప్రాంగణంలో మహా అన్నదానం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డీ గూడెం గ్రామంలో వెలసియున్న శ్రీ సతీ పార్వతి రుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా భక్తులకు మహా అన్నదానం వి అర్ పురం గ్రామానికి చెందిన కదుపు రాము దంపతులు చే గురువారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తజనులు విరివిగా పాల్గొని స్వామి వారి సన్నిధిలో అన్న ప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలోభక్తులు గ్రామస్తులు ఆయా గ్రామాల నుండి విచ్చేసిన ప్రజలు పురప్రముఖులు పాల్గొన్నారు.